www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

*Voice of Truth*


విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.



ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :10 | పేజీలు : 04 వెల రూ. 2/- | సోమవారం 09-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 10 | PAGES : 04 PRICE : 2 | MONDAY, 09 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |


## 50 యుద్ధ విమానాలతో ఖమేనీ బంకర్ ను ధ్వంసం చేశాం: ఐడీఎఫ్




ఇరాన్ పై తాజాగా జరిగిన దాడిలో పాల్గొన్న 50 యుద్ధ విమానాలు
టెహ్రాన్ లోని భూగర్భ బంకర్ పై ఇజ్రాయెల్ భీకర దాడి
ఆపరేషన్ రోర్ ఆఫ్ ది హారియర్ పేరుతో ఇజ్రాయెల్ సైనిక చర్య

## అమెరికా దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోవడంపై జైశంకర్ స్పందన




మిలన్-2026 విన్యాసాల్లో మూడు ఇరాన్ యుద్ధ నౌకలు పాల్గొన్నాయన్న జైశంకర్
మార్చి 1న ఇరాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు కొచ్చి పోర్టులో వాటికి డాకింగ్ అనుమతి ఇచ్చినట్టు వెల్లడి

## హోర్ముజ్ వద్ద అమెరికా దళాల కోసం వేచి చూస్తున్నాం: ఇరాన్ హెచ్చరిక




చమురు రవాణాకు అమెరికా కీలక నిర్ణయం
హోర్ముజ్ వద్ద నౌకలకు రక్షణగా తమ బలగాలు ఉంటాయన్న అమెరికా
అమెరికా బలగాలను ఎదుర్కొనేందుకు వేచి చూస్తున్నామన్న ఐఆర్జీసీ

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్





- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు

# ప్రపంచంలో పేరున్న పరిశ్రమలు రాష్ట్రానికి తీసుకొస్తున్నాం

## 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం

- పారిశ్రామికవేత్తలు వెళ్లిపోతున్నారంటూ వైసీపీ దుష్ప్రచారం
- గత పాలకులు మెడికల్ కాలేజీలకు భూమిని చూపించలేదని ఆరోపణ
- పీపీపీ విధానంలో నిర్మిస్తే అది ప్రైవేట్ పరం కాదని స్పష్టీకరణ
- గత పాలనలో ఎక్సైజ్‌లో అతిపెద్ద కుంభకోణమన్న చంద్రబాబు



అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 20 నెలల్లో 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఈ మేరకు ఎంఎస్ఎంఈలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 కల్పించామని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చామని..అంతకంటే ఎక్కువ ఉద్యోగాలే కల్పించి హామీని నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. ఇందుకోసం ఓ కమిటీని కూడా నియమించామని అన్నారు. పెట్టుబడులు, మిగతా..2లో


## ప్రాజెక్టుల నాణ్యతలో రాజీ పడొద్దు: సీఎం చంద్రబాబు




- పోలవరం, వెలిగొండ సహా పలు కీలక ప్రాజెక్టుల ప్రగతిపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- దెబ్బతిన్న పోలవరం డయాఫ్రం వాల్ స్థానంలో కొత్తది నిర్మించాలని నిర్ణయం
- నిపుణుల నివేదికలు ఉన్నప్పటికీ.. ప్రజా భద్రతకే ప్రాధాన్యత అని వెల్లడి

## చంద్రబాబు అసెంబ్లీలో తప్పుడు లెక్కలు చెప్పారు

పేర్ని నాని ధ్వజం
అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాలపై పేర్ని నాని విమర్శలు
కార్పొరేషన్ల ద్వారా పొందుతున్న రుణాలను దాచిపెట్టారని ఆరోపణ
గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూములను క్రమబద్ధీకరిస్తున్నారన్న నాని



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గణాంకాలు, బడ్జెట్ వివరాలపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సభ సాక్షిగా అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు చెప్పారని ఆయన ఆరోపించారు. గతేడాది సుమారు రూ. 1.03 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది రూ. 97 వేల కోట్లు తీసుకుంటామని మిగతా..2లో

## గద్దర్ అవార్డుల ప్రకటన..

చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం
జయసుధకు ఏఎన్నార్ అవార్డు
ఉత్తమ చిత్రం – రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ నటుడు – నాగ చైతన్య (తండేల్)
ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్)
ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)




అమరావతి: 2025లో విడుదలైన చిత్రాలకు సంబంధించి 'గద్దర్ ఫిలిం అవార్డ్స్-2025' విజేతలను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. జ్యూరీ సభ్యులు ఈరోజు విజేతల పేర్లను ప్రకటించారు. మెగాస్టార్ చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెన్సార్ పూర్తి చేసుకున్న మిగతా..2లో

## రేవంత్ రెడ్డికి అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ ఆహ్వానం

రేవంత్ రెడ్డిని కలిసిన డెలావర్ గవర్నర్ మాట్ మేయర్
ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలపై చర్చ
డెలావర్ రాష్ట్ర పర్యటనకు రావాలని రేవంత్ కు ఆహ్వానం



హైదరాబాద్: అమెరికాలోని డెలావర్ రాష్ట్ర గవర్నర్ మాట్ మేయర్ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య మరియు సాంకేతిక రంగాలలో పరస్పర సహకారంపై కీలక చర్చలు జరిగాయి. వీరి భేటీలో ప్రజాక్షేమం, పాలనా సంస్కరణలే ప్రధాన ఎజెండాగా నిలిచాయి. డెలావర్ రాష్ట్రంలో తాము విజయవంతంగా అమలు చేసిన పేద, మధ్యతరగతి ప్రజల గృహ నిర్మాణ పథకాలు, రుణమాఫీ కార్యక్రమాల గురించి మాట్ మేయర్ ఈ సందర్భంగా మిగతా..2లో

## అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




- అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి
- మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
- మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి



రాజ్యసభకు తెలంగాణ కాంగ్రెస్

## అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!

- పెద్దల సభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి
- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణతో సులువైన ఎన్నిక
- గడువు తర్వాత లాంఛనంగా ప్రకటించనున్న అధికారులు

2లో

# మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం

## మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది

వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం
మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది
వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం.



హైదరాబాద్: మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. "మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాలి " అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మారితే కుటుంబం మారుతుంది... సమాజం మారుతుంది

- మహిళా దినోత్సవం సందర్భంగా కవయిత్రి మంజుల పత్తిపాటి ఆవేదన
- సాటి మహిళ మారితేనే నిజమైన మహిళా సాధికారత
- మహిళలకు మహిళలే అడ్డంకిగా మారుతున్న పరిస్థితులపై వ్యాఖ్య





ఆలేరు, మార్చి 08 (స్ఫూర్తి పత్రిక): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కవయిత్రి మంజుల పత్తిపాటి మహిళల పరిస్థితిపై స్పందించారు. మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నప్పటికీ ప్రతి మహిళ నిజంగా సంతోషంగా ఉందా అనే విషయాన్ని సమాజం ఆలోచించాలని ఆమె పేర్కొన్నారు.చాలా సందర్భాల్లో మహిళలకు మహిళలే శత్రువులుగా మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆమె అన్నారు. తాము జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను మరొక మహిళపై మోపే పరిస్థితులు సమాజంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటికి సంతోషంగా అడుగుపెట్టిన కోడలిని వరకట్న వేధింపులతో బాధపెట్టే సంఘటనలు ఇప్పటికీ చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. గ్యాస్ సౌకర్యాలు ఉన్న రోజుల్లో కూడా కట్టెల పొయ్యిపై వంట చేసిన మహిళలు ఉన్నారని, కుటుంబ సభ్యుల సేవలో జీవితాన్ని అర్పించిన మహిళల కథలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.నిండు గర్భిణీ అయినప్పటికీ నీళ్ల బిందెలు మోసిన మహిళలు ఉన్నారని గుర్తుచేశారు. అలాంటి కష్టాలు పోవాలంటే కేవలం మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సరిపోదని, ముందుగా మన ఆలోచనల్లో మార్పు రావాలని సూచించారు.తన జీవితంలో ఎదురైన బాధలు, కన్నీళ్లు తనలో ఒక విప్లవాన్ని మేల్కొలిపాయని ఆమె తెలిపారు. ఆ అనుభవాలు కవితల రూపంలో వెలువడుతున్నాయని పేర్కొన్నారు.మహిళలకు పురుషులే శత్రువులు కాదని, చాలాసార్లు మనకు మనమే శత్రువులమైపోతున్నామని ఆమె వ్యాఖ్యానించారు. పిల్లలను సరైన విలువలతో పెంచకపోతే సమాజంలో సమస్యలు పెరుగుతాయని చెప్పారు.మహిళ మారితే కుటుంబం మారుతుందని, కుటుంబం మారితే సమాజం మారుతుందని ఆమె పేర్కొన్నారు. అప్పుడు ప్రతి ఇంట్లో ప్రతి రోజూ మహిళా దినోత్సవం జరుపుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.


## వివాహ వేడుకల్లో పాల్గొన్న సురేందర్ రెడ్డి...

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలపై చర్చ

- నూతన దంపతులకు శుభాకాంక్షలు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై నాయకులకు సూచనలు
- స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపు







ఆలూరు, మార్చి 08 (స్ఫూర్తి పత్రిక): ఆలూరు నియోజకవర్గంలోని పలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాల్లో జరిగిన వివాహ కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహం అనేది రెండు హృదయాలను కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. జీవితంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు పరస్పర గౌరవం, ప్రేమ, అనురాగంతో తమ దాంపత్య జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల ఆశీస్సులు, పెద్దల మార్గదర్శకంతో సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.వివాహ కార్యక్రమం అనంతరం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై త్వరలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలపై ఆయన చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలపరచి ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో ఎవరు ఆహ్వానించినా వివిధ సామాజిక, కుటుంబ కార్యక్రమాలకు సురేందర్ రెడ్డి హాజరవుతూ స్థానిక నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన హాజరుతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హొలిగేర కేశం వెంకటరెడ్డి, బొబ్బిలి ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి, ఎల్లార్తి అశోక్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, హెబ్బటం శ్రీనివాసరెడ్డి, ఇంగళ దహాల్ సర్పంచ్ వెంకటరెడ్డి, మనేకుర్తి ప్రసాద్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నందవరం జ్యోతి మహోత్సవ ఏర్పాట్లపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష





(స్ఫూర్తి పత్రిక): క్రైమ్ . నంద్యాల. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవాలయంలో నందవరం జ్యోతి మహోత్సవ ఏర్పాట్లపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినం పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించుచున్న జ్యోతి మహోత్సవం. ఈనెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జ్యోతి మహోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారు. ఈరోజు అన్నందారం గ్రామానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గారికి ఆలయం మర్యాదలతో ఘనస్వాగతం పలికిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ చైర్మన్ నాగార్జున రెడ్డి అర్చకులు మరియు సిబ్బంది. అనంతరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి జ్యోతి మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని ఆలయ చైర్మన్ మరియు ఈవోను కోరిన మంత్రి సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. జ్యోతి మహోత్సవం రద్దీ నేపథ్యంలో అదనపు ఆర్టీసీ సర్వీసులు నడపాలని అధికారులకు సూచన శ్రీ నందవరం చౌడేశ్వరి మాత ను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని మంత్రి గారు ఆదేశించారు క్రమంలో భక్తులకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్న మంత్రిగారు భారీగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని తెలియజేశారు ఆలయ ప్రాంగణం మొత్తం పారిశుద్ధ్యంగా ఉండేలా ఎప్పటికప్పుడు పరివేక్షించాలని ఆదేశించారు పార్కింగ్ ప్రాంతంలో భక్తులకు పెద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న బద్ధత చర్యలు కేలండలో భక్తుల దర్శనం కోసం తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు చేసిన మంత్రి రెవెన్యూ పారిశుద్ధ్యం ఆరోగ్య పోలీస్ ఆర్డబ్ల్యూఎస్ శాఖలతోపాటు అన్ని శాఖల అధికారులు జ్యోతి మహోత్సవం వేల అందుబాటులో ఉండాలని సూచించడం మంత్రి ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ చైర్మన్ నాగార్జున రెడ్డి ఆయా శాఖల అధికారులు ఆలయ పాలకమండలి సభ్యులు సిబ్బంది మొదట వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మహిళల హక్కులు పరిరక్షించే ప్రభుత్వాలే కావాలి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా**
**మహిళా, రైతు సంఘాల డిమాండ్**

కర్నూలు (స్ఫూర్తి పత్రిక): క్రైమ్ ప్రతినిధి మార్చి 08:ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో నగరంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ నుండి మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా సిపిఐ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జెండాను ఎస్ గిడ్డమ్మ ఆవిష్కరించారు. నగర కార్యదర్శి భారతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ గిడ్డమ్మ, పి శ్రావణి, 17వ వార్డు కార్పొరేటర్ కైపా పద్మాలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 115 సంవత్సరాలుగా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. చట్టాలను పాలకులకు చుట్టాలుగా మార్చుకోవడం వల్ల అసలైన బాధితులకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. దినోత్సవాలు జరిపే ప్రభుత్వాలు కాకుండా మహిళల హక్కులు పరిరక్షించే ప్రభుత్వాలు కావాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు పెంచి మధ్యతరగతి మహిళల నడ్డి విరిచారని, వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవడంతో పాటు నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మండిపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నా మహిళలపై దాడులు ఆగలేదన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మహిళా రెజ్లర్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ కేంద్రం చోద్యం చూస్తోందని విమర్శించారు. మహిళల హక్కుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునియప్ప, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జై లలిత, సహాయ కార్యదర్శి డి మహేష్, కార్యవర్గ సభ్యులు బిసన్న, వెంకటేశు, అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి రాముడు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రంజాబి, హనీ ఫౌండేషన్ అధ్యక్షురాలు హనీ వర్షా రెడ్డి, జెవివి జిల్లా అధ్యక్షులు కేకే దామోదర్, ఆశాభోగం, శోపియా, పావని, జయమ్మ, వెంకటేశ్వరమ్మ, సులోచనమ్మ, రబియా, పుల్లన్న తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యంపిపి ఈరన్నకు సతి వియోగం.

**మాజీ వైస్ యంపిపి పెండేకంటి నాగరత్నమ్మ లో బిపితో మృతి.**
**ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి మరియు మండల నాయకులు నివాళులు అర్పించారు.**





(స్ఫూర్తి పత్రిక):ప్రతినిధి కోసిగి: మార్చ్ 08.కోసిగి మండల యంపిపి పెండేకంటి లవకుశ ఈరన్న భార్య,మాజీ వైస్ యంపిపి భార్య పెండేకంటి నాగరత్నమ్మ (33) ఆదివారం ఉదయం తెల్లవారుజామున 3 గంటలకు లో బిపితో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, మండల ఇంచార్జి,జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి తో కలిసి నాగరత్నమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈరన్నను, పిల్లలను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఓదార్చుతూ ఈరన్న కుటుంబానికి పార్టీ పరంగా మరియు మా కుటుంబం తరుపున పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇస్తూ, మనో ధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వెంట మండల నాయకులు,వివిధ గ్రామాల నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

## ఒక్క రూపాయికే భూకాలు కర్రీ పప్పు అందిస్తున్న. గొల్ల. రాజేష్.





(స్ఫూర్తి పత్రిక):క్రైమ్ నంద్యాల. నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో నంద్యాల వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త సామాజికవేత్త నంద్యాల నియోజకవర్గంలో గడచిన నాలుగు నెలల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు సహాయ సహకారాలు ఆర్థిక సహకారాలు అందిస్తూ వస్తున్నారు ఈయన పేరు గొల్ల రాజేష్. గత నాలుగు నెలల నుండి నిరంతరాయంగా కొనసాగుతున్న ఒక్క రూపాయికే పుల్కాలు కర్రీ పప్పు ఒక రూపాయికే విజిటేబుల్ పలావ్ కర్రీ ఒక రూపాయి కే జొన్న రొట్టె పప్పు అది చౌకగా రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ తమ కడుపు నింపుతున్న గోల రాజేష్ ను సంతోషంగా మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్న నంద్యాల ప్రజలు ఒక రూపాయికి వాటర్ చిన్న పిల్లల చాక్లెట్లు కూడా రాణి ఈరోజుల్లో ఎవరు ఆకలితో ఉండకూడదని మంచి సదుద్దేశంతో ప్రతి ఒక్కరికి అందుబాటులో అతి చౌకగా కడుపు నింపుకునే విధంగా వెసులుబాటును కల్పిస్తూ కేవలం ఒక్క రూపాయికి రెండు పుల్కాలు కర్రీ పప్పు ఒక వెజిటేబుల్ బిర్యాని కర్రీ ఒక రూపాయికే జొన్న రొట్టె పప్పు మంచి నాణ్యతతో రుచికరమైన ఆహారాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ప్రజలు కూడా కేవలం ఒక రూపాయికి ఆహారాన్ని అందిస్తున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు కేవలం ఒక రూపాయికే రుచికరమైన ఆహారం అందిస్తూ తమ కడుపు నింపుతున్న గొల్ల రాజేష్ గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తమ ఆశీస్సులు అందిస్తున్నందుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము అదేవిధంగా రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందు ఉంటారని తెలియజేసేందుకు ఎన్నో రకాలుగా ప్రత్యక్ష సాక్షాలు ఉన్నాయి అనడానికి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని ఈ సందర్భంగా కొనియాడారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

**మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..**
**గత దశాబ్దాల కంటే ఇప్పుడు మహిళల్లో మార్పు వచ్చింది..**
**డోన్ తాలూకా అధ్యక్షులు కే చంద్రశేఖర్..**



డోన్ (స్ఫూర్తి పత్రిక): మార్చి 08.: నంద్యాల జిల్లా, డోన్ మండలం,డోన్ పట్టణంలోని డోన్ ఏరియా హాస్పిటల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డోన్ తాలూకా ఉద్యోగులు కే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సి డి పి ఓ శేంషాద్ బేగం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డోన్ తాలూకా అధ్యక్షులు కే చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.కొన్ని కొన్ని చోట్ల మహిళలు,బాలిక ల పై జరుగుతున దారుణాలను ఖండించారు.సహ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ గత దశాబ్దాల కంటే ఇప్పుడు మహిళలో మార్పు వచ్చింది అన్నారు. మహిళా విభాగం అధ్యక్ష,కార్యదర్శులు ఐ.రాజేశ్వరి, వి. అరుణకుమారి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పై మహిళా ఉద్యోగులు ముందు ఉండి ఐ ఆర్, పి ఆర్ సి సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో శోభారాణి,తిపామ్మ,ఉమారాణి,పరమేశ్వరి,దేవకృపమ్మ, రాజశేఖర్ రెడ్డి,పెద్దక్క వెంకటేశ్వర్లు,రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పర్యటనను విజయవంతం చేయండి.



డోన్ (స్ఫూర్తి పత్రిక): మార్చి 08: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి డోన్ పట్టణంలోని వారి క్యాంప్ కార్యాలయం నందు మాట్లాడుతూ... లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డోన్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఈ నెల 9వ తేదిన(సోమవారం) "రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి" డోన్ మండలం, కొత్తబురుజు గ్రామానికి విచ్చేయనున్నారు. కావున పెద్ద ఎత్తున రైతులు, నియోజకవర్గ ప్రజలు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## మహిళల చదువుతో నే దేశాభివృద్ధి.ఐద్వా,జెవివి యుటిఎఫ్, సిఐటియు.




డోన్ (స్ఫూర్తి పత్రిక): మార్చి 08: మహిళలు అని రంగాలలో ముందుండి దేశాభివృద్ధి మహిళల చదువుతోనే అది సాధ్యం అవుతుందని అన్నారు ఆదివారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో జెవివి, ఐద్వా, సీఐటీయూ, యూటీఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళ దినోత్సవం యూటీఎఫ్ సహాధ్యక్షురాలు శంషాద్ బేగం అధ్యక్షతన జాతీయ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు నరసింహులు గారు, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యంశెట్టి, యుటిఎఫ్ నాయకులు సుదర్శన్ గారు మాట్లాడుతూ మహిళలందరూ చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుంది అన్నారు. మహిళా సాధికారత మాటల్లో కాక చేతుల్లో ఉండాలన్నారు.ఒకవైపు ఇంటి బాధ్యతలు నిర్వహిస్తూ మరోపక్క తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిరంతరం విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్న మహిళలు అందరికంటే అత్యంత ఉన్నతమైన వారని, మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని, పురుషులతో సమానంగా ఎదుగుతున్నారన్నారు. కానీ సమాజంలో స్త్రీల పట్ల ఇంకా చులకన భావం ఉందని, మహిళలందరూ దాన్ని అధిగమించడానికి ప్రయత్నించాలన్నారు. ఎందరో మహిళలు ప్రజాప్రతినిధులుగా, దేశ ప్రథమ పౌరురాలుగా, శాస్త్రవేత్తలుగా, న్యాయమూర్తులుగా, మంత్రులుగా, పోలీస్ అధికారులుగా మిగతా ఎన్నో రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు. అంతరిక్షంలో అడుగుపెడుతున్న మహిళలు ఎందరో. వారి స్ఫూర్తితో మహిళలందరూ ముందుకు వెళ్లినప్పుడే, తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసినప్పుడే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమం అనంతరం మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు శ్రీకాంత్ గారు, రామాంజనేయులు గారు , జెవివి నాయకులు లతీఫ్ గారు, గోపాల్ గారు,యూటీఎఫ్ నాయకులు సాలయ్య,చంద్రమోహన్,అమీర్ బాషా,నాగరాజు,జ×ుఖ ప్యాపలి నాయకులు అబ్దుల్ రహ్మాన్,రైతు సంఘం నాయకులు మద్దయ్య ,ఉపాధ్యాయులు సోమ్లి బాయి,ప్రసూన,శశికళ,అజీజ్ బాను తదితరులు పాల్గొన్నారు.

### భారీ నష్టాలతో మొదలైన

# స్టాక్ మార్కెట్లు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం ఉదయం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ వారంలో 5,6 తేదీలలో ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా ఏఫ్ఎమ్‌సీజీ, బడ్జెట్ కేటాయింపుల వల్ల వ్యవసాయ ఆధారిత స్టాక్స్ మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. శనివారం ముగింపు (77, 505)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 500 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 750 పాయింట్లు కోల్పోయి 76, 756 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 672 పాయింట్లు కోల్పోయి 76, 833 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 239 పాయింట్ల నష్టంతో 23, 243 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, నైకా, యూపీఎల్, టీవీఎస్ మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హుడ్కో, మదర్సన్, సైమన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు భారీ నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 725 పాయింట్ల నష్టాంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 479 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ ప్రస్తుతానికి 87.16గా ఉంది.

# ఎయిరిండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్

**రూ.1,499కే విమాన టికెట్**




ఎయిరిండియా "నమ స్తే వరల్డ్" పేరిట ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రకటించింది. అన్ని రకా ల క్లాస్‌లకు ఇది వర్తిస్తుంది. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన ఈ టికెట్ల విక్రయం గురువారం అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. ఈ టికెట్లపై కస్టమర్లు ఫిబ్రవరి 12వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ మధ్యలో తమకు అనుకూలమైన ఏ తేదీల్లో అయినా ప్రయాణించవచ్చు. విదేశీ గమ్యాలను ఎంచుకునే వారు విదేశీ కరెన్సీలో కూడా చెల్లింపులు చేయవచ్చు. దేశీయంగా ఎకానమీ క్లాస్ ధర రూ.1,499, ప్రీమియం ఎకానమీ ధర రూ.3,749, బిజినెస్ క్లాస్ ధర రూ.9,999గా నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ గమ్యాలకు ఎకానమీ క్లాస్ రూ.12,577, ప్రీమియం ఎకానమీ క్లాస్ రూ.16,213, బిజినెస్ క్లాస్ ధర రూ.20,870గా ప్రకటించింది.

# అనిశ్చితికి తెర!



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది...

**అనిశ్చితికి తెర!**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో మార్కెట్లలో అనిశ్చితికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇకపై జియో పొలిటికల్ పరిస్థితులు, ట్రంప్ టారిఫ్‌ను బట్టి మార్కెట్లు కదలాడొచ్చు. బడ్జెట్ నేపథ్యంలో ఫైనాన్స్, డిఫెన్స్, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇన్‌ఫ్రా, అగ్రి షేర్లు పుంజుకునే అవకాశం ఉంది. ఫియర్ ఇండెక్స్ విక్స్ మళ్లీ 15 శాతం దిగువకు చేరింది.

**స్టాక్ రికమండేషన్స్**

**ఫీనిక్స్ మిల్స్:** ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తోంది. మంచి రివార్డు రేషియోతో దొరుకుతున్నాయి. తాజా ఆర్థిక ఫలితాలు బాగానే ఉన్నాయి. రిలేటివ్ స్ట్రెంత్ పెరుగుతోంది. చివరి ఆరు సెషన్లలో ఈ షేరు 21 శాతం మేర లాభపడటం గమనార్హం. గత శనివారం రూ.1,764 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950/ 2,000 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,650 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కావేరీ సీడ్స్:** జీవితకాల గరిష్ఠం తర్వాత ఈ కౌంటర్‌లో 32 శాతం మేర దిద్దుబాటు జరిగింది. కొన్ని నెలల సుదీర్ఘ కన్సాలిడేషన్ తర్వాత చక్కని మూమెంటమ్ ప్రదర్శిస్తోంది. నిఫ్టీతో పోలిస్తే జోరు కనబరుస్తోంది. ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో లభిస్తోంది. గత శనివారం రూ.965 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.940 శ్రేణిలో ప్రవేశించి రూ.1,050 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.910 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కార్ ట్రేడ్:** నష్టాల మార్కెట్లు ఈ షేరు పటిష్ఠతను ప్రదర్శించింది. డిసెంబరు త్రైమాసిక ఫలితాల తర్వాత మెరుగైన వాల్యూమ్‌తో పుంజుకుంది. ఐపీఓ గరిష్ఠ స్థాయిని బ్రేక్ చేసి నిలదొక్కుకుంది. ఈపీఎస్, నికర లాభం పెరగటం సానుకూల అంశాలు. గత శనివారం ఈ షేరు రూ.1,766 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,660 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**ఇమామీ లిమిటెడ్:** తృతీయ త్రైమాసిక ఫలితాలు మెరుగ్గా ఉండటంతో ఈ షేరు టర్న్ అరౌండ్ అయ్యింది. జీవిత కాల గరిష్ఠం నుంచి 40 శాతం పతనమైన ఈ షేరు చివరి ఏడు సెషన్లలో 17 శాతం మేర పెరిగింది. గత శనివారం రూ.625 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.610 వద్ద పొజిషన్ తీసుకుని రూ.740 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.575 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**హీరో మోటో:** జీవితకాల గరిష్ఠం నుంచి 35 శాతం మేర పతనమైన ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో దొరుకుతున్నాయి. కీలకమైన రూ.4,000 స్థాయిలో మద్దతు లభించటంతో టర్న్ అరౌండ్ అయ్యింది. ఆర్థిక ఫలితాల విడుదల సమీపిస్తుండటంతో చివరి ఐదు సెషన్ల నుంచి లాభాల్లోనే ముగుస్తున్నాయి. గత శనివారం రూ.4,402 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.4,375 స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.4,800 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.4,325 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

# వాల్మీకి గుడి పరిసరాల్లో శుభ్రత కార్యక్రమం

**- వాల్మీకి నాయకుల వినతికి స్పందించిన పంచాయతీ అధికారులు**

**- గుడి చుట్టూ పేరుకుపోయిన చెత్త తొలగింపు**

**- అధికారులకు వాల్మీకి నాయకుల కృతజ్ఞతలు**



దేవనకొండ, మార్చి 08 (స్ఫూర్తి పత్రిక): దేవనకొండ మండల కేంద్రంలోని వాల్మీకి గుడి పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ అధికారులు శుభ్రపరిచారు. కొంతకాలంగా గుడి చుట్టూ చెత్త పేరుకుపోవడంతో భక్తులకు మరియు స్థానికులకు అసౌకర్యంగా మారిన పరిస్థితిని వాల్మీకి నాయకులు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పంచాయతీ సర్పంచ్ రంగలక్ష్మి మరియు పంచాయతీ కార్యదర్శి రాముడు వద్ద వాల్మీకి నాయకులు వివరించగా వారు వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసి గుడి పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేలా శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో గుడి చుట్టూ పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడింది. స్థానిక భక్తులు మరియు గ్రామస్థులు పంచాయతీ అధికారుల తక్షణ చర్యను అభినందించారు. ప్రజలు సమస్యలను తెలియజేస్తే వెంటనే స్పందించి పరిష్కారం చూపడం అభినందనీయమని వాల్మీకి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు పంచాయతీ సర్పంచ్ రంగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాముడు మరియు దేవనకొండ ఎంపీడీవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గుడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ శేఖన్న, శ్రీనివాసులు, నరసనాయుడు, జనార్ధన్ నాయుడు, కుక్కల వెంకటేష్, బాలమురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి పత్రిక వార్తకు స్పందన...

# ఘటన స్థలానికి వీఆర్వో




**- స్ఫూర్తి పత్రికలో వార్త తర్వాత కదిలిన అధికారులు**

**- మొలగవల్లి కొట్టాల్లో అగ్నిప్రమాదంపై అధికారుల పరిశీలన**

**- బాధిత రైతు నష్టంపై వివరాల సేకరణ**

ఆలూరు, మార్చి 09 (స్ఫూర్తి పత్రిక): ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల గ్రామంలో రైతు జయన్నకు చెందిన గడ్డివాము అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఘటనపై చివరికి అధికారులు స్పందించారు. ఈ సంఘటనకు సంబంధించి స్ఫూర్తి పత్రికలో వార్త ప్రచురితమైన తరువాత రెవెన్యూ అధికారులు కదిలి ఘటన స్థలాన్ని సందర్శించారు. మొలగవల్లి కొట్టాల గ్రామానికి చెందిన రైతు జయన్న పశువుల మేత కోసం నిల్వ ఉంచుకున్న గడ్డివాము అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా సంబంధిత అధికారులు స్పందించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్ఫూర్తి పత్రికలో ప్రచురించడంతో విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో సంబంధిత గ్రామ వీఆర్వో గాదిలింగప్ప ఘటన స్థలానికి చేరుకుని అగ్నిప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గడ్డివాము దగ్ధమైన ప్రాంతాన్ని పరిశీలించి బాధిత రైతుకు జరిగిన నష్టం పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వీఆర్వో మాట్లాడుతూ జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. అధికారులు నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్ఫూర్తి పత్రికలో వార్త ప్రచురితమైన తరువాత అధికారులు స్పందించి ఘటన స్థలాన్ని సందర్శించడంతో బాధిత రైతు మరియు గ్రామస్థులు కొంత ధన్యవాదాలు వ్యక్తం చేశారు. తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన స్ఫూర్తి పత్రికకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## 84 వేలు దాటేసిన బంగారం.. ఈ రోజు

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే

బంగారం వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరవవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 3న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 84, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 77, 440కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 84, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 77, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77, 440కి చేరింది. వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 84, 480, రూ. 77, 440
విజయవాడలో రూ. 84, 480, రూ. 77, 440
ఢిల్లీలో రూ. 84, 630, రూ. 77, 590
ముంబైలో రూ. 84, 480, రూ. 77, 440
వడోదరలో రూ. 84, 530, రూ. 77, 490
కోల్‌కతాలో రూ. 84, 480, రూ. 77, 440
చెన్నైలో రూ. 84, 480, రూ. 77, 440
బెంగళూరులో రూ. 84, 480, రూ. 77, 440
కేరళలో రూ. 84, 480, రూ. 77, 440
పుణెలో రూ. 84, 480, రూ. 77, 440

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 106, 900
విజయవాడలో రూ. 106, 900
ఢిల్లీలో రూ. 99, 400
చెన్నైలో రూ. 106, 900
కోల్‌కతాలో రూ. 99, 400
కేరళలో రూ. 106, 900
ముంబైలో రూ. 99, 400
బెంగళూరులో రూ. 99, 400

# ట్రంప్.. టారిఫ్.. టెర్రర్!



**అమెరికా అధ్యక్షుడి సుంకాల మోత..**
**వాణిజ్య యుద్ధ భయాలతో గజగజ**
**ఈక్విటీ మార్కెట్ సూచీలు కుదేలు**
**సరికొత్త రికార్డు కనిష్ఠానికి రూపాయి**
**ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి బంగారం**
**మళ్లీ ఎగబాకుతున్న ముడి చమురు**

అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశాడు. చైనా, కెనడా, మెక్సికో.. ఇలా ఒక్కో దేశంపై వరుసపెట్టి సుంకాల మోత మోగించేస్తున్నాడు. దాంతో ఆ దేశాలూ ప్రతికార చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఇది అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చని మార్కెట్ వర్గాలు భయాందోళనలకు గురవుతున్నాయి. ఈక్విటీ పెట్టుబడులను వారు పెద్దఎత్తున వెనక్కి తీసుకుంటుండటంతో ప్రపంచ మార్కెట్లు నష్టాల్లో పయనిస్తున్నాయి. మరోవైపు టారిఫ్ షాక్‌తో మన కరెన్సీ మరింత బక్కచిక్కింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ సరికొత్త జీవిత కాల కనిష్ఠానికి పతనమైంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠానికి ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలూ మళ్లీ పుంజుకుంటున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రూపాయి మరింత క్షీణించవచ్చని, పసిడి పరుగు ఆపక పోవచ్చని విశ్లేషకులంటున్నారు.

**ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 750 పాయింట్లు డౌన్**

ప్రామాణిక ఈక్విటీ సూచీలు సోమవారం భారీ నష్టాలతో ట్రేడింగ్ ఆరంభించాయి. సెన్సెక్స్ ఒక దశలో 749.87 పాయింట్లు కోల్పోయి 76,756.09 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి కాస్త కోలుకున్న సూచీ.. 319.22 పాయింట్ల నష్టంతో 77,186.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 121.10 పాయింట్లు కోల్పోయి 23,361.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 నష్టపోయాయి. ఎల్ అండ్ టీ షేరు 4.64 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు 2 శాతానికి పైగా విలువను కోల్పోయాయి. ప్రధాన షేర్లతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి కంపెనీల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.89 శాతం పతనమయ్యాయి. రంగాల వారీ సూచీల్లో క్యాపిటల్ గూడ్స్ అత్యధికంగా 4.29 శాతం క్షీణించగా.. ఇండస్ట్రియల్స్ 3.79 శాతం, పవర్ 3.30 శాతం నష్టపోయాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ ఇండెక్స్‌లు 2 శాతానికి పైగా నష్టపోయాయి. బీఎస్ఈలో మొత్తం 4,184 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 2,962 నేలచూపు చూశాయి. 1,075 లాభపడగా..147 యథాతథంగా ముగిశాయి. 117 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠానికి జారుకోగా.. 3 స్టాక్స్ లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. కాగా, మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.419.54 లక్షల కోట్లకు (4.82 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

**రూ.87 దాటిన డాలర్**

భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక్కరోజే 49 పైసలు క్షీణించి రూ.87.11 వద్ద ముగిసింది. ఒక దశలో ఎక్స్ఛేంజ్ రేటు ఏకంగా 67 పైసల నష్టంతో రూ.87.29 స్థాయికి చేరినప్పటికీ.. మన కరెన్సీ మళ్లీ కాస్త కోలుకుంది. డాలర్‌తో మారకం రేటు రూ.87 స్థాయిని దాటడం ఇదే తొలిసారి. టారిఫల ప్రభావంతో అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలపడటంతోపాటు ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణమయ్యాయి. ముడి చమురు ధరల పెరుగుదల కూడా రూపాయిపై ఒత్తిడి పెంచింది. డాలర్ క్రమంగా బలపడుతుండటంతో పాటు మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోతున్న నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటే మన కరెన్సీకి కొంత మద్దతు లభించవచ్చన్నారు. కాగా, 6 అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 1.01 శాతం పెరిగి 109.46కు చేరుకుంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ రకం ముడి చమురు పీపా ధర ఒక దశలో 1.41 శాతం పెరిగి 76.74 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

**గోల్డ్ ఏ: రూ.85,000**

పసిడి మళ్లీ కొండెక్కుతోంది. దేశీయంగా ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 స్వచ్ఛత బంగారం రేటు 10 గ్రాములు మరో రూ.400 పెరుగుదలతో రూ.85,300కు చేరుకుంది. పసిడి రూ.85,000 మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. వెండి సైతం కిలోపై రూ.300 పెరుగుదలతో రూ.96,000 చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు ఎగబాకడంతో పాటు దేశీయంగా రూపాయి విలువ పతనం ఇందుకు ప్రధాన కారణమయ్యాయని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఈక్విటీల్లోని పెట్టుబడులను క్రమంగా బులియన్ వైపు మళ్లిస్తున్నారని బులియన్ నిపుణులు చెబుతున్నారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com